Literacy for a Billion

Movie: Tolipoddu
Year: 1991

Song: Navvula Sanduruda
Lyricist:

నవ్వూల సందురూడ
ఎన్నెల్ల సూపులోడ
పోరుబాటకి పల్లవైతి రో
కొడుకో బంగారు తండ్రి
ఎర్రపూల దండవైతి రో
నవ్వూల సందురూడ
ఎన్నెల్ల సూపులోడ
పోరుబాటకి పల్లవైతి రో
కొడుకో బంగారు తండ్రి
ఎర్రపూల దండవైతి రో
లాల పోసి జోల పాడిన
తల్లి మనసు తల్లడిల్లెరో
లాల పోసి జోల పాడిన
తల్లి మనసు తల్లడిల్లెరో
కలలు కన్న కన్నతల్లి
కంటి శోకమే కడవ నిండేరో
కడవ నిండి కడలి పొంగేరా
కడవ నిండి కడలి పొంగేరా
కొడుకో బంగారు తండ్రి
పొంగి పొంగి ఉప్పెనాయెరో
నవ్వూల సందురూడ

ఎన్నెల్ల సూపులోడ
పోరుబాటకి పల్లవైతి రో
కొడుకో బంగారు తండ్రి
ఎర్రపూల దండవైతి రో
ప్రజలే తల్లిదండ్రులాని
పల్లె పల్లె తిరిగినావురో
ప్రజలే తల్లిదండ్రులాని
పల్లె పల్లె తిరిగినావురో
పోరులోన పెరిగి నీవు
పోరు బాటన ఒరిగినావురో
నీ నెత్తురు వృధా పోదురా
నీ నెత్తురు వృధా పోదురా
కొడుకో బంగారు తండ్రి
రగల్ జండకు అండ నీవెరో
నవ్వూల సందురూడ
ఎన్నెల్ల సూపులోడ
పోరుబాటకి పల్లవైతి రో
కొడుకో బంగారు తండ్రి
ఎర్రపూల దండవైతి రో
కొడుకో బంగారు తండ్రి
ఎర్రపూల దండవైతి రో

Disclaimer: PlanetRead does not own these lyrics and is not using them for any commercial purpose. For over 20 years, PlanetRead has been subtitling Bollywood songs for mass literacy. These lyrics are being offered as part of PlanetRead's literacy development initiative.

PlanetRead is a tax-exempt, not-for-profit: 501(c) (3) in the United States and 80(G) in India.